## యువతకు ఉపాధి హామీ అభినందనీయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలి
- తెలంగాణ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థుల బృందం అధ్యక్షుడు చాదల్ లక్ష్మీనారాయణ




మాట్లాడుతున్న చాదల్ లక్ష్మీనారాయణ

మంథని, నవంబర్ 27: యువతకు ఉపాధి హామీ ఇవ్వడం అభినందనీయని తెలంగాణ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థుల బృందం అధ్యక్షుడు చాదల్ లక్ష్మీనారాయణ అన్నారు. యువకుత ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చిన పుట్ట మధూకర్‌ను మరో మూడు రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాసన సభ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం పుట్ట మధూకర్ తన సొంత ఎన్నికల ప్రణాళికల యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చినందున ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని యువతను కోరారు. మంథని నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు శిక్షణ కోసం హైదరాబాద్‌కు వెళ్లిన వారికి తగు వసతి సౌకర్యం కల్పిస్తామని, మంథని నియోజకవర్గంలో ఉన్న వనరులను ఉపయోగించి యువతకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన మధుకర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధితో వందలాది మంది యువతకు ఉపాధి కల్పన జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా పుట్ట మధుకర్ విద్యార్థులకు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పేద విద్యార్థుల ఆకలి తీర్చాడన్నారు. మారుమూల ప్రాంత గ్రామాలకు రోడ్లు వంతెనలు ఏర్పాటు చేసి రవాణా మార్గం సుగుమం చేశారు.అలాంటి వ్యక్తిని ఎన్నికల్లో గెలిపిస్తే మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. వాస్తవాలను గుర్తించి నిరుద్యోగ యువత, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పుట్ట మధూకర్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విదేశాల్లో చదువుకోవడానికి వెళ్లేందుకు విద్యార్థులకు తన వంతు సహాయం అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ సమావేశంలో సురేష్, సంపత్, ప్రశాంత్, ఆకాష్, రాహుల్‌లు పాల్గొన్నారు.

### తెలంగాణ బీసీ జాగృతి మద్దతు..



మాట్లాడుతున్న తెలంగాణ బీసీ జాగృతి నాయకులు

బీసీల ఆత్మ గౌరవం కోసం నిరంతరం పాటుపడే మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు తాము మద్దతు ఇస్తున్నామని తెలంగాణ బీసీ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. బీసీల సంక్షేమానికి మున్నూరు కాపు బిడ్డ, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్న కృషి అభినందనీయన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి పుట్ట మధును గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూగల మహేశ్, మంచిర్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల మల్లేశ్, నాయకులు కూర శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, ఖానాపూర్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పుట్ట రామయ్య, బిరుదు లచ్చన్న, గోపాల్‌పూర్ ఉపసర్పంచ్ మామిడి దేవేందర్, యువ నాయకులు పుట్ట రాజు, పుట్ట మహేశ్, ఖానాపూర్ యాదవ సంఘం నాయకుడు అమ్మకుంటి శివకుమార్ పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ ఉత్సవాలు ప్రారంభం

మంథని, నవంబర్ 27: మంథనిలోని సీయోను ప్రార్థన మందిరంలో పాస్టర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ ఉత్సవాలు ప్రారంభించారు. పాస్టర్స్ అసోసియేషన్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు వల్లూరి ప్రభాకర్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు పాస్టర్స్ అసోసియేషన్ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పుట్ట మధు విజయం కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ మంథని నియోజకవర్గ కార్యదర్శి కాంపల్లి దాస్, సహాయ కార్యదర్శి సాత్విక్, సీయోను సంఘాల పాస్టర్లు మంథని మార్క్ పెండ్లి ప్రసన్న కుమార్, కలువల సామ్యూల్, అజ్మీరా దయారాజ్ పాల్గొన్నారు.



రామగిరి : ముస్త్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముత్తారం : బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

# మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్
- నాగెపల్లి, సెంటినరీకాలనీలో ఎన్నికల ప్రచారం

రామగిరి, నవంబర్ 27 : ఎన్నికలు రాగానే మాయమాటలతో మీ ముందుకు వచ్చి ఓట్ల కోసం వారు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మీ బిడ్డగా నిత్యం అందుబాటు ఉండి అండగా నిలుస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. మండలంలోని నాగెపల్లి, సెంటినరీకాలనీలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్ బాబు ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కరోజూ ప్రజలకు అందుబాటు లేడని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలి పట్నానికే పరిమితమయ్యారని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలతో ప్రజలకు మేలు జరిగిందనానరు. ప్రస్తుత బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలకు సంక్షేమం



రామగిరి : మాట్లాడుతున్న పుట్ట మధు

అందుతుందని చెప్పారు.

**ముస్త్యాలలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

మండలంలోని ముస్త్యాలలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరుతూ గ్రామంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు పుట్ట మధూకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుట్ట రాజన్న, గ్రామశాఖ అధ్యక్షుడు బాసినేని సత్యనారాయణ రావు, ఎస్ మహేశ్, సమ్మయ్య, రాజు,బాసినేని మహేందర్ రావు,రఘు, ప్రశాంత్, వెంకటి,గోశిక నర్సయ్య, రాజేశం పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌వై బైక్‌ర్యాలీ**

ముత్తారం, నవంబర్ 27 : మండలంలోని ఓడేడ్ ,ముత్తారంలో మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్‌వై ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వాడవాడలా బీఆర్ఎస్, కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే ఉంటుందన్నారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పూదరి మహేందర్, ఓడెడ్ గ్రామశాఖ అధ్యక్షుడు నరేడ్ల రమేశ్, ఉపసర్పంచ్ దేవునూరి భానుకుమార్, ఆర్‌బీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పాపారావు, బీఆర్ఎస్ నాయకులు శేరు స్వామి, దాసరి దామోదర్ , అశోక్‌రావు, రవీందర్ పెద్ద సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికేతరులు వెళ్లి పోవాలి

- నేడు సాయత్రం 4 గంటల నుంచి ప్రచారం నిలిపి వేయాలి..
- ఆర్వో హనుమానాయక్

మంథని, నవంబర్ 27: మంథని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థులు మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి తమ ప్రచారాలను నిలిపి వేయాలని ఎన్నికల రిట్నరింగ్ అధికారి హనుమానాయక్ తెలిపారు. మంథనిలోని ఆర్వో కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అభ్యర్థులంతా తమ ప్రచారాలను చివరి రోజు సాయంత్రం 4 గంటల వరకు ముగించుకోవాలన్నారు. నియోజకవర్గంలో స్థానికేతరులు, కొత్త వారు ఉండకూడదన్నారు. పోలింగ్ జరిగే రోజు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు వాహనాలకు ముందస్తు అనుమతి, పాసులు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 144సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. అన్ని మద్యం దుకాణాలు పోలింగ్‌కు 48 గంటల ముందు మూసి వేయాలన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని కోరా రు.

**ఎన్నికలు పకబ్బందీగా నిర్వహించాలి**

రామగిరి, నవంబర్ 27 : ఈ నెల 30 జరిగే ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పక్రియను పగడ్బందిగి నిర్వహించాలని మంథని ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమ నాయక్ సూచించారు. ఈ మేరకు సోమవారం మంథని జేఎన్టీయూ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో ఏఆర్ఓలు, సెక్టార్ అధికారలతో సమావేశం నిర్వహించి ఎన్నికల సందర్భంగా నిర్వహించాల్సిన విధి విధానాలపై పలు సూచనలు చేశారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

## పుట్ట మధును గెలిపించండి

కమాన్‌పూర్, నవంబర్ 27: మండలంలోని కమాన్‌పూర్, గుండారం, పెంచికల్ పేట్, జూలపల్లి, నాగారం, పేరపల్లి, రొంపికుంట, సిద్దిపల్లె, గొల్లపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈవీఎంలతో ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటేసి మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ను అత్యాధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ముత్తారం నవంబర్ 27: ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మంథని సీఐ సతీశ్ అన్నారు. మండలంలోని ఖమ్మంపల్లి, సందరెల్లి గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజల్లో భయాందోళనలు తొలగించడానికి ప్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఇక్కడ ఎస్సైలు మధుసూదన్ రావు, రవిప్రసాద్, కిరణ్ కుమార్, రాణిలతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**ఎక్లాస్‌పూర్‌లో**

మంథని రూరల్, నవంబర్27: ఎక్లాస్‌పూర్‌లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ సతీశ్ మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహనకు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో




మంథని రూరల్ : కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో మంథని సీఐ సతీష్, రామగిరి ఎస్ఐలు కటికే రవి ప్రసాద్, మంథని ముత్తారం ఎస్సై ఏ మధుసూదన్ రావు, మంథని ఎస్ఐలు కిరణ్,రాణిలు పాల్గొన్నారు.

## గంగారంలో 75 డప్పుల పట్టివేత

**11 హాఫ్ బాటిళ్లు, 10 బీర్ల స్వాధీనం**

**ఒకరిపై కేసు నమోదు**

కాటారం, నవంబర్ 27 : మండలంలోని గంగారంలో సోమవారం కాంగ్రెస్ నేత ప్రభాకర్‌కు చెందిన కోళ్ల ఫారం వద్ద టాస్క్‌ఫోర్స్ సీఐ అజయ్‌కుమార్ నేతృత్వంలోని బృందం 75 డప్పులను పట్టుకున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. కోళ్ల ఫారంలో డప్పులు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీ చేయగా డప్పులు పట్టుపడ్డాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ఈ విషయాన్ని రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో హనుమానాయక్‌కు నివేదించినట్లు తెలిపారు. ఆర్వో ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఓ మహిళ ఇంట్లో నిల్వ చేసిన 11 హాఫ్ మద్యం బాటిళ్లు, 10 బీర్లు పట్టుబడగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.